


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శనివారం 07 జూన్ 2025 పేజీలు 06


## భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా

# భూసమస్యల పరిష్కారం



**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నెన్నెల మండలం సర్వాయిపేట, జెండా వెంకటాపూర్ గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును మండల తహశిల్దార్ మహేందర్, ఉప తహశిల్దార్ ప్రకాష్లతో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ. ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో (పైలెట్ మండలం అయిన భీమారం మినహా) కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం

మిగితా... 2లో

### సీజనల్ వ్యాధుల పట్ల

## అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ జూన్ 6,సూర్య మేజర్ న్యూస్**

ప్రస్తుత వాతావరణం పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలోని ప్రజలకు, ప్రతి ఒక్కరికి ఎలాంటి




అనారోగ్య సమస్యలు రాకుండా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం ప్రచారం నిర్వహించి, వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, అదనపు వైద్యాధికారి, వైద్యాధికారులతో కలిసి సీజనల్ వ్యాధులు నివారణ తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు సిజనల్ వ్యాధులపైన సమావేశాలు నిర్వహించాలని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య, విషజ్వరాల పై పూర్తి అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలపై

మిగితా...2లో

### సింగరేణి ఏరియా ఆస్పత్రుల్లో కార్పొరేట్ వైద్య సేవలు అందించాలి

### - డీవై సీఎం వోకు టీ బీ జీ కే ఎస్ వినతి.

**బెల్లంపల్లి, జూన్ 06, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి ప్రాంతంలోని అన్ని ఏరియా ఆస్పత్రుల్లో కార్మికులకు స్థానికంగానే కార్పొరేట్ వైద్య సేవలు



అందించాలని బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి డీవై సీఎంఓ మధు కుమార్‌కు సంఘం నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు వారు కోరుకున్న ఆసుపత్రులకు రెఫరల్ అవకాశం కల్పించాలని ,సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించాలని ,పీఎంఈ,ఐఎంఈలలో కార్మికులను వేధించకుండా సరళమైన పద్ధతిలో నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆస్పత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యులను నియమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీ బీ జీ కే ఎస్ సెంట్రల్ కమిటీ నాయకుడు అనుముల సత్యనారాయణ, ఆస్పత్రి అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి రవుఫ్, సభ్యులు శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రైవేట్,ప్రభుత్వ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ - 2010 నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిందే

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి జూన్ 6, సూర్య మేజర్ న్యూస్.**

జిల్లాలోని ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ – 2010 నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిందేనని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం – 2010, మహిళ శిశు రక్షణ చట్టాల అమలు, పర్యవేక్షణ అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. (మిగితా...2లో )

## ప్రభుత్వ పాఠశాలల్లో పైసా ఖర్చు లేకుండా ఉచిత విద్య- కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్(గుడిహత్నూర్),మేజర్ సూర్య న్యూస్:**

ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్క పైసా ఖర్చు లేకుండా విద్యార్థులకు ఉచిత విద్య అందించడం




జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.శుక్రవారం మండలంలోని పీఎం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మన్నూర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బాలల భవితకు బంగారు బాట బడిబాట అనే గీతం యొక్క ఆడియో ను ఆవిష్కరించారు.కలెక్టర్ చేతుల మీదుగా అంగన్వాడి మరియు ఎంపీ యుపిఎస్ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రవేశం కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడం, పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ( మిగితా...2లో )



## జగన్నాధపూర్ ప్రాజెక్టుతో వ్యవసాయ శ్రేయస్సు, నీటి భద్రత

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని కాగజ్ నగర్ మండలంలో చేపట్టిన జగన్నాధపూర్ ప్రాజెక్టుతో వ్యవసాయ శ్రేయస్సు, నీటి భద్రత జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలంలోని జగన్నాథపూర్ ప్రాజెక్టు పరిస్థితిని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించిన అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జగన్నాధపూర్ ప్రాజెక్టు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రాజెక్టు ద్వారా జిల్లాలో వ్యవసాయ శ్రేయస్సు, నీటి భద్రత పెంపొందించడం జరుగుతుందని, లక్ష్యం దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రాజెక్టు ప్రస్తుత స్థితిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పి ఎం కె ఎస్ వై, జె జె ఎం పథకాల స్థితిగతులను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం నోడల్ అధికారి, 2 టెక్నికల్ ఆఫీసర్, ఇతర అధికారులతో కూడిన 32 బృందాలను నియమించడం జరిగిందని, దేశంలోని 14 రాష్ట్రాలలో 61 జిల్లాలలో ఈ బృందాలు పర్యటించి ప్రాజెక్టుల పరిస్థితులతో నివేదిక అందిస్తారని తెలిపారు. ప్రాజెక్టు యొక్క భౌతిక, ఆర్థిక స్థితులు, ప్రాజెక్టు పూర్తి కాకపోవడానికి గల కారణాలు,పెండింగ్ పనుల వివరాలు, నీటి వనరుల వినియోగం, ప్రాజెక్టులలో ప్రజల భాగస్వామ్యం ఇతర అన్ని అంశాలను పరిశీలించి నివేదిక రూపొందిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 7 బృందాలను నియమించడం జరిగిందని, నోడల్ అధికారి వినోద్ శేషన్ నేతృత్వంలోని బృందం జిల్లాలోని పెద్ద వాగు జగన్నాధపూర్ ప్రాజెక్టును సందర్శించి స్థితిగతులను పరిశీలిస్తుందని తెలిపారు. ఈ బృందం ఈ నెల 9వ తేదీన ఉదయం 9 గంటలకు ప్రాజెక్టును సందర్శిస్తుందని తెలిపారు.సంబంధిత శాఖల అధికారులు ప్రాజెక్టు పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈ ఈ ప్రభాకర్, డి.ఈ. లు,ఎ.ఈ.లు, కాగజ్ నగర్ గ్రామీణ నీటి సరఫరా శాఖ డి. ఈ.లు, ఎ. ఈ. లు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యల పరిష్కారం- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జటవీ భూములలో సాగు కొరకు షెడ్యూల్డ్ తెగల వారు చేసుకున్న దరఖాస్తులను అటవీ కమిటీ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటుందని, గిరిజనులు సాగు చేసుకునే అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియాను అందుబాబులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా త్రాగునీటిని అందించడం జరుగుతుందని, నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలకు నీటి ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల నుండి నర్వాయిపేట వరకు ఆర్.టి.సి. బస్సు నడిపించాలని గ్రామస్తుల అభ్యర్ధన మేరకు బస్సు రవాణాకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు



అందుతాయని, నూతన రేషన్కార్డు కొరకు చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత గల వారికి కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ప్రజల సౌకర్యార్థం అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవడంతో పాటు వీధిదీపాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో దాదాపు కొనుగోలు ప్రక్రియ ముగింపు దశరు వేరుకుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ, ఇతర మౌళిక సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం సకల సదుపాయాలు కల్పించడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. అనంతరం మండలంలోని మైలారం గ్రామంలోని 3221007 నంబర్ గల చౌకధరల దుకాణాన్ని సందర్శించి రేషన్ సన్నబియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌకధరల దుకాణాల ద్వారా జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్నబియ్యలను ఈ నెల 30వ తేదీ వరకు రేషన్కార్డుదారులకు ఒకేసారి వంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాలో సన్నబియ్యం నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, కార్డుదారులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, చౌకధరల దుకాణం వద్ద తమకు కేటాయించిన రేషన్ సన్నబియ్యం తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అసీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి -కలెక్టర్ రాజర్షి షా

**మొదటి పేజీ తరువాయి..**

క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీలు, పట్టణస్థాయిలో మున్సిపల్ వార్డులలో విద్యాసంస్థలలో ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహించాలని, అందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, విద్యాశాఖ, మెప్మా, స్వయం సహాయక బృందాలు, తదితర



సాధనాల ద్వారా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు,ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని ఆసుపత్రుల్లో అన్ని వసతులు కల్పించాలని, ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.పాఠశాలలు జూన్ 12 న పున: ప్రారంభం అవుతున్నందున్న ప్రతీ పాఠశాలలో , హాస్టల్, స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు వాటర్ శాంపుల్స్ ల్యాబ్ కి పంపించి నీటి తీరు ఎలా ఉందో రిపోర్ట్ తీసుకోవాలన్నారు. శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి చికెన్ షాప్, ఖాళీ ప్లాట్స్, డ్రెయినేజీ, లలో, ఎక్కడెక్కడ చెత్త ఉన్న చోట పరిశుభ్రత పాటించాలని, సంబంధిత యజమానులకు ముందుగా తెలిపి పరిశుభ్రంగా ఉంచాలని, లేనియెడల ఫైన్ వేయడం జరుగుతుందని మున్సిపాలిటీ సిబ్బంది అవగాహన కల్పించాలని , ఈ వర్షాకాలం లో సీజనల్ వ్యాదులు రాకుండా ముఖ్యంగా హైరిస్క్ గ్రామాలలో ప్రత్యేక శ్రద్దవహించాలను ఆదేశించారు.మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, తదితర వ్యాధులు ప్రబలకుండా పి హెచ్ సి ,లలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.సంబంధిత యజమానులకు ముందుగా తెలిపి పరిశుభ్రంగా ఉంచాలని, లేనియెడల ఫైన్ వేయడం జరుగుతుందని మున్సిపాలిటీ సిబ్బంది అవగాహన కల్పించాలని , ఈ వర్షాకాలం లో సీజనల్ వ్యాదులు రాకుండా ముఖ్యంగా హైరిస్క్ గ్రామాలలో ప్రత్యేక శ్రద్దవహించాలను ఆదేశించారు.మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, తదితర వ్యాధులు ప్రబలకుండా పిహెచ్సి,లలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.శానిటేషన్ జవాన్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మున్సిపాలిటీ పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు.అలాగే ఇంట్లో స్టోరేజ్ వాటర్ ఎక్కువరోజులు ఉన్న వాటిని తొలగించాలని, ఈగలు,దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.గతంలో కొన్ని హై రిస్క్ ప్రాంతాలలో ఎక్కువ కేసులు వచ్చాయని ఈ ఏడాది వాటి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, సీఈఓ జితేందర్, రెడ్డి,సంబంధిత జిల్లా అధికారులు,ఎంపిడిఓలు,ఎంపీఓలు, వైద్యాధికారులు, మున్సిపల్ కమిషనర్,సివిఎస్ రాజు, రాతదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పైసా ఖర్చు లేకుండా ఉచిత విద్య- కలెక్టర్ రాజర్షి షా

**మొదటి పేజీ తరువాయి...**

నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు ఐకెపి సిబ్బంది ఊరువాడ తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను తెలియజేసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేయాలన్నారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మౌలిక వసతులు, యూనిఫామ్, టెక్స్టఅండ్ నోట్ బుక్స్ ఉచితంగా అందించుట కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా రూపుదిద్దుకుంటూ సదుపాయాలు మెరుగుపరుస్తూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నామని గ్రామాలలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు ఏకమై ఈ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఇఓ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో మహమ్మద్ హై,ఎంఈఓ ఉదయ్ కుమార్ రాథోడ్,సెక్టోరల్ ఆఫీసర్ సుజాత్ ఖాన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్ కుమార్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ - 2010 నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిందే - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి...**

మహిళా శిశు రక్షణ చట్టాల అమలులో నిర్లక్ష్యం వహించరాదని




తెలిపారు. ఆసుపత్రులు రోగుల నుండి అధిక చార్జీలు వసూలు చేయకూడదని,ప్రతి ఆసుపత్రిలో రేటు చార్ట్ను రిసెప్షన్ వద్ద స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.రోగులతో మర్యాదగా మాట్లాడే తీరు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి ఆసుపత్రిలో కనీస ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, బయో మెడికల్ వేస్ట్ను సక్రమంగా నిర్వహించాలన్నారు.జిల్లాలోని అన్ని ప్రైవేట్ వైద్య సంస్థలు, స్కానింగ్ సెంటర్లు, డయాగ్నొస్టిక్ ల్యాబ్లు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం కింద నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. చట్టవిరుద్ధంగా పనిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పిఎన్డిటి చట్టం అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, లింగ నిర్ధారణకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని సూచించారు. సంబంధిత చర్యలకు పాల్పడే వారిపై ఫిర్యాదు చేసేందుకు ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 7337448722ను సంప్రదించాలని సూచించారు.ఆన్లైన్ మానిటరింగ్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని,తగిన ఫీల్డ్ తనిఖీలను నిర్వహించాల్సిందిగా వైద్యాధికారులకు సూచించారు. మానవతా విలువలు మరవకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు.రోగులకు సంబంధించిన అన్ని వివరాలను ఆన్లైన్లో సమయానికి అప్డేట్ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.అనంతరం పిసి & పిఎన్ డిటి చట్టం, అమ్మ రక్ష పోస్టర్లను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.రాజేందర్, వైద్యులు గోపాల్ సింగ్,సురేష్, సరోజ, సునీల్, ప్రైవేట్ వైద్య సంస్థల ప్రతినిధులు, డయాగ్నొస్టిక్ సెంటర్లు, ల్యాబ్ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.



డేవిడ్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని రెబ్బెన మండలం ఎడవెల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో తేమ శాతం తక్కువ ఉన్న దన్ని వెంటనే తూకం వేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని, జాప్యం చేయకూడదని తెలిపారు. వర్షాలు సమీపిస్తున్నందున ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. అనంతరం మండలంలోని కొండపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు హాజరై దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును కేటగిరి వారీగా రిజిస్టర్లో నమోదు చేసి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు త్వరగా పరిష్కరించబడతాయని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సూర్యప్రకాష్, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది - ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ మండలంలోని గోసంపల్లి తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన జగదంబా మాత, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ



బొజ్జు పటేల్ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోనికేని దయానంద్ , తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించిన - ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ జూన్ 6,సూర్య మేజర్ న్యూస్**

స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ సిబ్బంది సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మొదటగా పూర్ణకుంభంతో వేద మంత్రాచరణలన నడుమ జిల్లా ఎస్పీ ఘన స్వాగతం పలికిన అర్చకుడు, స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని కి ఏర్పాటు చేసిన శిలాఫలకం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అంతా శుభం జరగాలని కోరుకుంటూ, రిబ్బన్ లాగి కార్యాలయాన్ని ప్రారంభించారు. స్పెషల్ బ్రాంచెస్ సిబ్బంది నీతి నిజాయితీలతో విధులు



నిర్వర్తించాలని, ప్రజలకు 24 గంటలు అప్రమత్తతో ఉంటూ సేవలందించాలని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగానికి స్పెషల్ బ్రాంచ్ అనేది నిఘా వ్యవస్థలా పనిచేస్తుందని, అనునిత్యం ప్రజలతో కలిసి మనసే ఉంటూ ప్రజలలో కలిసిపోయి సమాచారాన్ని సేకరించాలని, ముందస్తుగా సేకరించిన సమాచారాన్ని అధికారులకు అందించి ఎలాంటి శాంతి భద్రత ల సమస్యలు లేకుండా పోలీసు యంత్రాంగం ముందస్తు ప్రణాళికలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సిబ్బంది కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఆపరేషన్స్ బి సురేందర్ రావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, డి సి ఆర్ బి డి ఎస్ పి సిహెచ్ నాగేందర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ పి మోహన్, ఇన్స్పెక్టర్లు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, ఎస్సై అన్వర్ ఉల్ హాక్, ఏఎస్ఐ సురేందర్, ఫరూక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి ఇట్లా పోయేది ఎట్లా..?

**తిర్యాని సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలం నుండి ఉల్లి పిట్ట గ్రామం గుండా ఆసిఫాబాద్ కు వెళ్లే ప్రధాన రహదారి సమస్యల వలయంగా తయారయింది. ఉల్లి పిట్టకు సమీప గల ఓ బ్రిడ్జి వద్ద సింగరేణి దంపింగ్ యార్డ్ మట్టి



కొట్టుకు వచ్చి బ్రిడ్జి అంత కప్పిపుచ్చింది దీంతో వర్షాకాలం వచ్చిందంటే బ్రిడ్జి పైనుండి వాగు నీరు ప్రవహించి . ఆ దారిగుండ రాకపోకలు నిలిచిపోతున్నాయి.బ్రిడ్జ్ సమీపంలో ఉన్న తార్ రోడ్ అంతా కొట్టుకుపోయి కంకర తేలి ప్రమాదాలకు అడ్డగా మారింది. దీంతో నిత్యం ఆసిఫాబాద్ కు వెళ్లి పనులు చేసుకునే అటువైపు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను సింగరేణి జిఎం దృష్టికి తీసుకువెళ్లిన స్పందించడం లేదంటూ సింగరేణి నిర్వాసిత ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పూడిక తీత పనులను కొనసాగించి రానున్న వర్షకాలంలో రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఐదవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

**నస్పూర్, జూన్ 6, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ తీగల్పహాడ్ గోదాం వద్ద కోల్ బెల్ట్ ఏరియా, లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, యజమానుల ఆధ్వర్యంలో శుక్రవారం రిలే నిరాహార దీక్ష ఐదవ రోజుకు చేరుకున్నది. సంబంధిత



అధికారులు వెంటనే స్పందించి, న్యాయం చేయాలని లారీ యాజమానులు అన్నారు.లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుండా సురేష్ గౌడ్,వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ల సుమన్, మాట్లాడుతూ, ఇక్కడ స్థానికంగా ఉండే లారీ యజమానుల పొట్ట కొట్టడానికి, సిసిఐ గోదాం వాళ్లు తమిళనాడు,కేరళ నుండి తక్కువ కిరాయిలకు లారీలను తెప్పించి, ఇక్కడ లోడింగ్ చేపియడం వల్ల మా లారీ యజమానుల బ్రతుకులు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వందల మంది లారీ యజమానుల కుటుంబాలు లారీల మీద ఆధారపడి జీవిస్తున్నామని, మా లారీలు నడవనీయకపోతే మా పరిస్థితి ఏంటని అన్నారు. ఇప్పటికైనా యజమాన్యం స్పందించి వెంటనే న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నామని అన్నారు. స్పందించే వరకు నిరాహార దీక్ష ఆగదని, ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని అన్నారు.ఈకార్యక్రమంలో కోల్ బెల్ట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ల సుమన్, జనరల్ సెక్రెటరీ రాందేని రమేష్,జాయింట్ సెక్రటరీ అరికోళ్ల రమేష్,కల్చర్ సెక్రటరీ గుడికందుల తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ దాసరి పవన్,క్యాషియర్ కటకం ప్రశాంత్, సురేందర్ రావు, లారీ యాజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం అడవుల్లో పర్యటించిన హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదులు

**జన్నారం, జూన్ 06, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం అడవుల్లో శుక్రవారం హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదులు సఫారీలో పర్యటించారు.



జన్నారం రేంజ్ గోండు గూడా గేట్ నెంబర్ వన్ నుంచి సఫారీలో 12 మంది ప్రభుత్వ న్యాయవాదులు శుక్రవారం ఉదయం వెళ్తున్న సమయంలో కనిపించిన రకరకాల జంతువులను తమ కేమరాల్లో బంధించుకున్నారు. అడవి అందాలను చూసి నంబరవడిపోయారు. జన్నారం, తాళ్లపేట్ రేంజ్ పరిధిలో గల నీల్ గాయ్ కుంట, గోండు గూడా, బైసన్ కుంట, మల్యాల వాచ్ టవర్ తదితర ప్రాంతాలను సందర్శించారు. మల్యాల వాచ్ టవర్ పైకి ఎక్కి నలువైపులా ఉన్న అడవి అందాలను చూసి సంబరపడిపోయారు. వారి వెంట లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష, జన్నారం ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ సుష్మారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మమత, బీట్ ఆఫీసర్లు లాల్ బాయి, తిరుమలేష్ లు ఉన్నారు.

## ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

**జన్నారం, జూన్ 06, సూర్య మేజర్ న్యూస్ :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను శుక్రవారం ఉదయం జన్నారం బస్టాండ్ సమీపంలో పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారని పట్టుకొని స్టేషన్కు తరలించి డ్రైవర్ గుంపుల శ్రీనివాస్ పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇకనుంచి జన్నారం మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై చట్టరీత్యా



చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ అనూష తెలిపారు. ఎవరైనా గుట్టు చప్పుడు కాకుండా ఇసుకను వాగులో నుంచి కానీ, గోదావరిలో నుంచి కానీ తరలిస్తున్నట్లు సమాచారం ఉంటే తమకు ఫోన్లో గాని నేరుగా గాని తెలపాలని, అలాంటి వారి పేర్లను ఉంచుతామన్నారు.

## ఖానాపూర్ లో ఘనంగా భూక్యా జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ మండల మరియు పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఉదయం పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌లో విద్యారులకు అల్పాహారం అందించి విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి జాన్సన్ నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తెలంగాణ తల్లి చౌక్ వద్ద టపాకులు కాల్చి కేక్ కట్ చేసారు. తదనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, ప్రభుత్వ ఆసుపత్రికి రోగుల సౌకర్యార్థం వీల్ చైర్లు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జాన్సన్ నాయక్ నిరంతరం ప్రజా సమస్యలపై పరితపించే నేత అని, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతరం ప్రజా సమస్యలకై పాటుపడుతూ అహర్నిశలు మీకు నేను ఉన్న అంటూ భరోసా కల్పిస్తూ ఆపదలో ఉన్నాం అంటే నియోజవర్గంలోనే కాకుండా దేశ విదేశాల్లోను అండగా నిలబడి వారిని స్వదేశానికి రప్పించి వారి కుటుంబాల్లో ఆనందాలు నింపుతూ అహర్నిశలు ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూన్నాడు అని అన్నారు.ఎన్నికల వరకే గెలుపు ఓటములు అనంతరం సమాజ సేవే లక్ష్యంగా జన హృదయాల్లో నిలుస్తున్న నాయకుడికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో జాన్సన్ నాయక్ ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ ప్రజలకు మరింతగా సేవలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజు, సుమిత్, అబ్దుల్ కలీల్, శ్రవణ్, ప్రదీప్, సుమన్, తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భుక్య జాన్సన్ నాయక్ మలేషియా అభిమానులు పాల్గొన్నారు.

## చదువుకే ప్రాధాన్యం..బడిబాట కార్యక్రమం

**వాంకిడి జూన్ 6,సూర్య మేజర్ న్యూస్**

మండలంలో బడిబాట కార్యక్రమం ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి గ్రామపంచాయతీ వాంకిడి వరకు బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శివ చరణ్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీఓ ఖాజా అజీజ్ఓద్దీన్, ఐకెపి ఎపిఎం మహేష్ కుమార్ పాల్గొని ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అనంతరం హనుమాన్ మందిర్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి, గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శివ చరణ్ కుమార్ మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించి, బడి ఈడు వయస్సు గల ప్రతి పిల్లవాడిని పాఠశాలలో చేర్పించాలని చెప్పారు.ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమం ద్వారా పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం జరుగుతుందని, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, కమ్యూనిటీ సభ్యులు సమష్టిగా కలిసి పని చేయాలని తెలిపారు.పిఏసిఎస్ చైర్మన్ జాబోరే పెంటూ మాట్లాడుతూ, "చదువుకున్నవాడికే విలువ ఉంటుంది. విద్యే మహాదానం. బడిబాట కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ విజయవంతం చేయాలి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్, మమత, వినేష్, గిర్మాజీ, ధర్మబాయి, సీఆర్పీలు దుర్గం సందీప్, సునీల్, విజయ్ బాబు, ఐఆర్పి తిరుమల, గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కుమారి లతా, భారతి, అంగన్వాడీ టీచర్లు విజయమాల, ప్రేమల, లక్ష్మి, గ్రామస్తులు సుధాకర్, ప్రశాంత్, గుండయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఆదివాసి గిరిజనులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం - కొమరం భీమ్‌కు నివాళులర్పించిన ఎస్పీ

**కెరమెరి ,సూర్య మెదక్ న్యూస్**

ఆదివాసి గిరిజనులకు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ అన్నారు శుక్రవారం జోడేఘాట్ లోని ఆదివాసి గిరిజన నాయకుడు కొమరం భీమ్ విగ్రహాన్ని సందర్శించి పూలమాల వేసి, నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపీఎస్ జిల్లాకు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపీఎస్ జోడేఘాట్ లోని ఆదివాసి నాయకుడు కొమరం భీమ్ విగ్రహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ముందుగా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ , ఎఎస్పీ చిత్తరంజన్ ఆదివాసీ పెద్దలు పూల మొక్కలు అందించి, తలపాగా చుట్టి ఘన స్వాగతం పలికారు. ఆదివాసి నాయకులు కొమరం భీమ్ విగ్రహాన్ని సందర్శించి పూలమాల వేసి, నివాళి అర్పించారు. ఆతర్వాత కొమురం భీమ్ మ్యూజియాన్ని సందర్శించి , గిరిజన ఆచార సంప్రదాయాలను అడిగి తెలుసుకున్నారు. అత్యంత మారుమూల గిరిజన ప్రజలకు కూడా పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయం అందిస్తామని అక్కడి పటేల్స్ తో అన్నారు. అనంతరం ఆదివాసీ పెద్దలు ఎస్పీ సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఏ.ఎస్.పి చిత్తరంజన్, వాంకిడి సీఐ సత్యనారాయణ, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, కేరమేరి ఎస్.ఐ మధుకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నా ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ (జైనథ్ )జూన్ 6,సూర్య మేజర్ న్యూస్**

జైనథ్ మండలం దీపాయిగూడ గ్రామంలో శ్రీ రాముల కల్యాణ మండపం నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 50 లక్షల నిధుల వ్యయంతో కళ్యాణ మండపం



నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అలాగే మకోడ గ్రామంలో గ్రామపంచాయతీ బిల్డింగ్ 20 లక్షలతో ఈరోజు ప్రారంభించారు.ఆకుర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ బిల్డింగ్ ని ప్రారంభించారు అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు అందే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా మొదటి విడతగా గ్రామంలో 30 ఇళ్లను మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. ఒక మంచి ఆలోచనతో నీతితో విలువలతో కూడిన రాజకీయం చేస్తూ ముందుకు వెళుతున్నానని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన అవకాశం వల్లనే అసెంబ్లీలో రైతుల సమస్యలపై మాట్లాడి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. అధికారమనేది సొంతం కాదని.. ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమని తెలిపారు. దీపాయిగూడలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఏ రోజు కూడా గ్రామానికి వచ్చిన దీపాయిగూడ గ్రామస్తులు తనకు మనస్ఫూర్తితో ఆశీర్వాదం అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో అధికారులు మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి . రాకేష్ రెడ్డి. అశోక్ రెడ్డి. విశాల్ విజయ్ గంగాధర్ భూమన్న వేద వ్యాస్ భూమన్న సింగడి రమేష్ రెడ్డి. ఆసి రెడ్డి. వెంకట్ రెడ్డి.. దత్త తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు వాహనాలకు పోలీసు సైరన్ ఏర్పాటు చేస్తే చట్టరీత్యా నేరం.. ఆదిలాబాద్ డీఎస్పి ఎల్ జీవన్ రెడ్డి

**ఆదిలాబాద్, జూన్ 4, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రైవేట్ వ్యక్తుల వాహనాలకు పోలీసు సైరన్ వినియోగించినట్లయితే వారిపట్ల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. ప్రైవేట్ వ్యక్తుల వాహనాలకు అధిక శబ్దం వచ్చేలా మోడిఫైడ్ హారన్,పోలీసు సైరన్లు ఉపయోగించరాదని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చీటింగ్ కేసు నమోదు చేసి వాహనాలను స్వాధీనం



చేసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమాజ శ్రేయస్సు కోసం పట్టణంలో పాఠశాలల వద్ద ఆసుపత్రుల వద్ద వృద్ధులకు చిన్న పిల్లలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారు అనారోగ్య బారిన పడకుండా ఇలాంటి చర్యలను చేపడుతున్నట్టు తెలిపారు. ముఖ్యంగా ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో బుధవారం ఒక వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది తెలిపారు.

## మాజీ కౌన్సిలర్ రాజనర్సుకు

### మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి నివాళి

**బెల్లంపల్లి, జూన్ 06, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని పాత 4వ వార్డు టేకులబస్తి మున్సిపల్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆరెపల్లి రాజనర్సు కు మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీన్, మాజీ మునిపల్ చైర్మెన్ ఏ. రాజేశ్వర్ లు నివాళులర్పించారు. ఇటీవల రాజనర్సు అనారోగ్యంతో మృతిచెందగా ఆయన సోదరులు ఆరెపల్లి ఆనంద్ ,ఆరెపల్లి గోపి,ఆరెపల్లి వేణు,ఆరెపల్లి కృష్ణ లు శుక్రవారం రాజనర్సు సంతాప సభ నిర్వహించారు. ఈ సభకు హాజరైన అతిథులు మాట్లాడారు. రాజనర్సు నిస్వార్థపరుడని పేర్కొన్నారు. మున్సిపల్ మొదటి తరం కౌన్సిలర్ గా ఆయన టేకుబస్తి అభివృద్ధికి ఎంతో కృషిచేశారని వారు పేర్కొన్నారు.ఉమ్మడి కుటుంబానికి బస్తికి పెద్ద దిక్కుగా ఉన్న రాజనర్సు మృతి ప్రజలకు తీరని లోటని అన్నారు.ఆయన ఆశయాల సాధనకు కుటుంబసభ్యులు కృషిచేయాలన్నారు. ఈ సంతాప సభలో బీజేపీ దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు పట్టి వెంకట కృష్ణ,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఎల్తూరి శంకర్, గెల్లి రాజలింగు,పురం శెట్టి శ్రీధర్,దళిత సంఘాల నాయకులు చిలుకరాజనర్సు,కుంభాల రాజేష్,గుడిసెల శ్రీహరి బస్తి ప్రజలు రాజనర్సుఅభిమానులుపాల్గొన్నారు. అంతకు ముందు ప్రముఖ గాయకులు గర్జన, బాబ్జీ లు రాజనర్సు జీవిత చరిత్ర పై పాడిన పాటలు సభికులను కంటతడి పెట్టించాయి.

# భూభారతి ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం చేపట్టిన భూ భారతి ద్వారా భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం సింగరావుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును సందర్శించి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలపై వివరంగా దరఖాస్తులు సమర్పించాలని, రికార్డులను సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను త్వరగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను కేటగిరీల వారిగా రిజిస్టర్లు నమోదు చేసి వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని




అధికారులను ఆదేశించారు. దరఖాస్తు తో పాటు భూమికి సంబంధించిన పత్రాలను జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రియాజ్ అలీ, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్త అవగాహన

**తలమడుగు జూన్ 6 సూర్య మేజర్ న్యూస్:**

కృషి విజ్ఞాన కేంద్రం ఆదిలాబాద్ ఆధ్వర్యంలో తలమడుగు మండలంలోని కుచులపూర్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కె. రాజశేఖర్ డాక్టర్, జి. శివ చరణ్ మాట్లాడుతూ వ్యవసాయంలో ప్రస్తుత పరిస్థితులలో విత్తన మొలక శాతాన్ని గమనించడం, విత్తన రసీదును భద్రపరచడం, ఎరువుల సమత స్థితిని పాటించడం, విచక్షణారహితంగా పురుగు మందులు వాడకపోవడం, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించడం, సమీకృత వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, పంట మార్పిడి, చెట్లు నాటడం గురించి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి లావణ్య, మండల వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ ,వారి వారి శాఖలకు సంబంధించిన అంశాలను రైతులకు తెలియపరచడం జరిగింది, కార్యక్రమంలో మాజీఎంపీపీ రాజేశ్వర్ అభ్యుదయ రైతులు 60 మంది పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**ఆదిలాబాద్ జూన్ 6,సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని (ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్) గ్రామీణ నిరుద్యోగులైన యువకులకు కేంద్ర ప్రభుత్వ నాబార్డు సంస్థ వృత్తినైపుణ్య శిక్షణలో భాగంగా నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారి ఆధ్వర్యములో (న్యాక్) ప్లంబింగ్, పైప్ ఫిట్టర్,ఎలక్ట్రికల్ కోర్సులకు 3 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగేంద్రం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనము మరియు వసతి కల్పిస్తు యూనిఫాం, స్టేషనరీ, శిక్షణ సామాగ్రి ఇవ్వబడుతుంది. శిక్షణ అనంతరము సర్టిఫికేట్తో పాటు వివిధ కంపెనీలలో ఉపాధి కల్పించబడును. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనగలరని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 18 సం.రాల నుండి 40 సం.రాలు కలిగి ఉండవలెను. శిక్షణ కొరకు విద్యార్హత సర్టిఫికెట్, కులధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము, నివాస ధృవీకరణ పత్రము, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, నాలుగు పాస్పోర్టు సైజు ఫోటోలతో న్యాక్ కార్యాలయములు, జడ్పీ ఆఫీస్ ఆదిలాబాదు నందు ఈ నెల 18 తేదిలోగా 9154548603, నెంబర్ ను సంప్రదించగలరు.

## బోనం ఎత్తిన బోథ్ ఎమ్మెల్యే

**తలమడుగు జూన్ 6 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని బరంపూర్ గ్రామంలో ప్రతిఏటా నిర్వహించే మహాలక్ష్మీ అమ్మ వారి బోనాల పండుగకు ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విచ్చేయడం జరిగింది అందులో భాగంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బోనం ఎత్తుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ మహాలక్ష్మి అమ్మ వారి దీవెనలు ప్రజలందరి పై ఉండాలి వచ్చే వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలి అని అన్నారు వీరితో పాటు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు. ఆయన వెంట గ్రామ పెద్దలు శ్రీనివాస్, కేదారేశ్వర్ రెడ్డి,మల్లేష్,రమాకాంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే

**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**తలమడుగు జూన్ 6 సూర్య మేజర్ న్యూస్:**

కేసీఆర్ ఉన్నప్పుడు రైతులు ప్రజలు మహిళలు సంతోషంగా ఉండేవాళ్లం అని ఇప్పుడు మన రాష్ట్రం మొత్తం కన్నీళ్ళతో తడిసిపోతుందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు.మండలంలోని కుచులపూర్ గ్రామంలో నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సన్మానసభ లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఏ పల్లెకు వెళ్లినా ఏ వాడకు వెళ్ళి మళ్ళీ మా పెద్ద కొడుకు కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి మాకు సమయానికి రైతు బంధు వేయాలి అని



అంటున్నారు అని బైట ప్రజలంతా కోరుకొంటున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక సంస్థలు కోసం సిద్ధం కావాలి స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడైనా రావచ్చు అబద్ధపు హామీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలే బుద్ధి చెప్తారు అని అన్నారు వర్షాకాలం మొదలైన కూడా ఇంకా రబీ పంట రైతు బంధు కూడా వేయలేదు కనీసం 30 % మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదు అన్నారు అదేవిధంగా కుచ్లపూర్ గ్రామంలో తొరలోనే అభివృద్ధి పనులు మొదలుపెడతాం అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోతే ప్రభ దేవురావు మండల జిల్లా నాయకులు కిరణ్ కుమార్, వెంకటేష్,శ్రీనివాస్ రెడ్డి, కేదారేశ్వర్ రెడ్డి,అభిరామ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి,రవికాంత్ యాదవ్,ప్రకాష్ రెడ్డి గ్రామస్తులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పోడు రైతులకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**చింతలమానేపల్లి, జూన్ 6, సూర్య మేజర్ న్యూస్**

మండలం దిందా గ్రామం వద్ద గత పది రోజులుగా పోడు భూముల విషయంలో ఫారెస్ట్ అధికారులు వేదిస్తున్నారంటూ ఆందోళన చేపట్టిన పోడు రైతుల వద్దకు వెళ్ళి మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మద్దతు



తెలిపారు. దిందా గ్రామస్తుల పోడు భూముల సమస్య పై అటవి అధికారులతో సమీక్షా నిర్వహించి పలు సూచనలు, సలహాలు ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప. వారి వెంట దుబ్బుల వెంకన్న మాజీ ఎంపీపీ, మాజీ కో ఆప్షన్ మెంబర్ నాజిం హుస్సేన్, డోకే రాజన్న, శ్రీను, బొర్కుటి సోమయ్య, డొకె నారాయణ, రామగోని నిలగౌడ్, సురేష్, జలపతి, ఫారెస్ట్ అధికారులు ఉన్నారు.

# బక్రీద్ పండుగకు భారీ బందోబస్తు ఏర్పాటు

- జిల్లా వ్యాప్తంగా పకడ్బందీ ప్రణాళికను సిద్ధం
- మతసామరస్యాన్ని కాపాడుతూ పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలి
- అన్ని వర్గాల ప్రజలు, మత పెద్దలు సహకరించాలి
- జిల్లా ఎస్పీ జి జానకి షర్మిల

**నిర్మల్ జూన్ 6, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల. బక్రీద్ పండుగకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా జిల్లాలోని పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగింది. ఇట్టి బందోబస్తు ను జిల్లా ఎస్పీ జి జానకి షర్మిల ఈ రోజు స్వయంగా పరిశీలించి సిబ్బందికి దిశానిర్దేశం చేయటం జరిగింది. జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. బక్రీద్ పండుగను జిల్లా ప్రజలు మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎవరైనా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు సృష్టించిన లేదా ప్రేరేపించిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందిఅని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా గత పది రోజులుగా అంతర్రాష్ట్ర, అంతర జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ నందు పోలీసు సిబ్బంది తో 24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టి ఆవుల అక్రమ రవాణా జరగకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లాలో ఆకస్మిక తనిఖీలను నిర్వర్తిస్తూ అక్రమ రవాణా జరగకుండా కాపాడుతూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలియజేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా అభ్యంతరకర పోస్టులు వచ్చిన ప్రజలు అట్టి పోస్టులను చూసిన వెంటనే ప్రతిస్పందించకుండా, సంయమనం పాటిస్తు అట్టి పోస్టుల్లో నిజానిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని,సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను పోస్ట్ చేసిన ,ఫార్వార్డ్ చేసిన



వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్లపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి

**మామడ, జూన్ 6, సూర్యా మేజర్ న్యూస్:**

ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు గ్రామస్థులు కృషి



చేయాలని కొరిటికల ప్రభుత్వ పాఠశాల ప్రాదానఉపాద్యయులు వెంకటరమణారెడ్డి కోరారు. శుక్రవారం కొరిటికల్లో బడిబాట గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గ్రామస్థుల సహకారం అవసరమని పేర్కొన్నారు.

# డీ సెట్ తెలుగు విభాగంలో సత్తా చాటిన హారిక

**లోకేశ్వరం జూన్ 6, సూర్య మేజర్ న్యూస్:**

లోకేశ్వరం మండలంలోని పుష్పూరు గ్రామానికి చెందిన తక్కల్లపల్లి హారిక సత్తా చాటారు. తెలుగు మీడియం విభాగంలో 77 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. హారిక ఒక



గృహిణిగా భాద్యతలు నిర్వర్తిస్తూ, ఇద్దరు పిల్లల ఆలనా పాలన చూసుకుంటూ భర్త ప్రోత్సాహంతో స్టేట్ ర్యాంక్ సాధించి ఆదర్శంగా నిలిచారు. గ్రామస్తులు హారిక సాధించిన విజయానికిగానూ మన గ్రామానికే గర్వకారణమని ప్రశంసించారు.

# 7 గనిలో ఫాటల్ ఫ్రీ జూన్ 2025 ప్రత్యేక భద్రత అవగాహన

**శ్రీరాంపూర్, జూన్ 06, సూర్య మేజర్ న్యూస్:**

ఆర్కె 7 గని లో ఏర్పాటు చేసిన ఫాటల్ ఫ్రీ జూన్ 2025 ప్రత్యేక భద్రత అవగాహన కార్యక్రమానికి శుక్రవారం ముఖ్య అతిథిగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఉద్యోగులకు రక్షణతో కూడిన పని చేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల పై అవగాహన కల్పించారు. సంస్థలో పని చేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి, అధికారులు రక్షణతో పని చేసినపుడే సంస్థ పురోగాభివృద్ధి చెందుతుందన్నారు. జూన్ మాసంలో ప్రమాదాలు ఎక్కువ జరిగేవని, అలా ప్రమాదాలు జరగకుండా ఉండడానికి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, కార్పొరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ సూచనల మేరకు ప్రతి సంవత్సరము ఈ ప్రత్యేక భద్రత అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులలో నూతన రక్షణ పద్ధతులను ప్రతి ఒక్క ఉద్యోగి, అధికారి తెలుసుకొని రక్షణతో పని చేయాలని రక్షణే ప్రథమం రక్షణే ఎల్లప్పుడూ అనే నినాదంతో ముందుకు వెళ్లాలని, అలాగే ప్రతిరోజు ఉద్యోగులు వారి వారి విధులు నిర్వహిస్తున్న సమయంలో వారి యొక్క రక్షణ పరికరాలను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలన్నారు. దీని ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలియజేశారు. అలాగే గతంలో జరిగిన ప్రమాదాలను ప్రతి




ఒక్కరము సమీక్షించి మరల అటువంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్త చర్యలను తీసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్కె 7 గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్, ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, గని మేనేజర్ జె. తిరుపతి, గని రక్షణ అధికారి సంతోష్ రావు, సంక్షేమ అధికారి సంతన్, గని పిట్ కార్యదర్శి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాధపూర్ ప్రాజెక్టుతో వ్యవసాయ శ్రేయస్సు నీటి భద్రత

- జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**కాగజ్‌నగర్ , జూన్ 6, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ మండలంలో చేపట్టిన జగన్నాధపూర్ ప్రాజెక్టుతో వ్యవసాయ శ్రేయస్సు, నీటి భద్రత జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలంలోని



జగన్నాథపూర్ ప్రాజెక్టు పరిస్థితిని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించిన అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జగన్నాధపూర్ ప్రాజెక్టు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రాజెక్టు ద్వారా జిల్లాలో వ్యవసాయ శ్రేయస్సు, నీటి భద్రత పెంపొందించడం జరుగుతుందని, లక్ష్యం దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రాజెక్టు ప్రస్తుత స్థితిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పి ఎం కె ఎస్ వై, జె జె ఎం పథకాల స్థితిగతులను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం నోడల్ అధికారి, 2 టెక్నికల్ ఆఫీసర్, ఇతర అధికారులతో కూడిన 32 బృందాలను నియమించడం జరిగిందని, దేశంలోని 14 రాష్ట్రాలలో 61 జిల్లాలలో ఈ బృందాలు పర్యటించి ప్రాజెక్టుల పరిస్థితులతో నివేదిక అందిస్తారని తెలిపారు. ప్రాజెక్టు యొక్క భౌతిక, ఆర్థిక స్థితులు, ప్రాజెక్టు పూర్తి కాకపోవడానికి గల కారణాలు, పెండింగ్ పనుల వివరాలు, నీటి వనరుల వినియోగం, ప్రాజెక్టులలో ప్రజల భాగస్వామ్యం ఇతర అన్ని అంశాలను పరిశీలించి నివేదిక రూపొందిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 7 బృందాలను నియమించడం జరిగిందని, నోడల్ అధికారి వినోద్ శేషన్ నేతృత్వంలోని బృందం జిల్లాలోని పెద్ద వాగు జగన్నాధపూర్ ప్రాజెక్టును సందర్శించి స్థితిగతులను పరిశీలిస్తుందని తెలిపారు. ఈ బృందం ఈ నెల 9వ తేదీన ఉదయం 9 గంటలకు ప్రాజెక్టును సందర్శిస్తుందని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ప్రాజెక్టు పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈ ఈ ప్రభాకర్, డి.ఈ లు, ఎ.ఈ. లు, కాగజ్ నగర్ గ్రామీణ నీటి సరఫరా శాఖ డి.ఈ.లు, ఎ.ఈ. లు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ - డేవిడ్

**రెబ్బెన, జూన్ 06, సూర్య మేజర్ న్యూస్:**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ఎం.డేవిడ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని రెబ్బెన మండలం ఎడవెల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన యాసంగి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో తేమ శాతం తక్కువ ఉన్న దన్ని వెంటనే తూకం వేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని, జాప్యం చేయకూడదని తెలిపారు. వర్షాలు సమీపిస్తున్నందున ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. అనంతరం మండలంలోని కొండపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు హాజరై దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. రెవెన్యూ



సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును కేటగిరి వారీగా రిజిస్టర్ లో నమోదు చేసి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు త్వరగా పరిష్కరించబడతాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సూర్యప్రకాష్, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వివేక్ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆలయంలో పూజలు

**రామకృష్ణాపూర్, జూన్ 06, సూర్య మేజర్ న్యూస్:**

చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి-శ్రీమతి సరోజమ్మ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని గణేష్ టెంపుల్ లో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో పూజ అర్చన చేయించి వారిరువురూ అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో కలకాలం సంపూర్ణ ఆయుష్షుతో పుణ్య దంపతులుగా ఉండాలని వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈకార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ జంగం కళ, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యాణ్, గోపు రాజం, కనకం వెంకటేశ్వర్లు, బొద్దుల ప్రేమ్ సాగర్,బత్తుల వేణు, కుర్మ సుగుణాకర్, మస్కం సంపత్, మల్లేష్, బాలకృష్ణ, కుర్మ సురేందర్, గోమాసే శేఖర్, ఓజ్జే ముత్తయ్య, పసరకొండ కృష్ణ, వనం యాదగిరి, సుధాకర్, సరేష్, రమేష్, శ్రీనివాస్, రాంసాయి, భాస్కర్, రవీందర్ మహిళ నాయకురాళ్లు పుష్ప, సునీత, సౌజన్య తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భూ భారతి లో భూ సమస్యల పరిష్కారం

## – డిప్యూటీ తహసిల్దార్ సంతోష్ కుమార్

**జైపూర్ జూన్ 6 సూర్య మేజర్ న్యూస్:** జైపూర్ మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో శుక్రవారం రోజున భూభారతి రెవెన్యూ గ్రామ సదస్సులో భాగంగా. భూభారతి గ్రామ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జైపూర్ డిప్యూటీ తాసిల్దార్ సంతోస్ కుమార్ మాట్లాడుతూ. ప్రజలకు ఉన్న అనేక రకాలైన భూ సమస్యలను రెవెన్యూ భూ భారతి గ్రామ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. భూభారతిలో ఏదైనా సమస్య ఉంటే స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో హెల్ప్ డిస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని దానిని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని సూచించారు.మండలంలో అన్ని గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయని భూ సమస్యలను ఆయా గ్రామాలలో రైతులు గుర్తించి అక్కడనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆర్ఐ తిరుపతి మాట్లాడుతూ భూభారతిలో సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని మధ్యవర్తులను దళారులను నమ్మి రైతులు ప్రజలు మోసపోవద్దని నేరుగా రెవెన్యూ అధికారులకు కలిసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. భూభారతిలో భూ సమస్యల పరిష్కారం నిరంతరం కొనసాగుతుందని రైతులు తమ సమస్యలన తెలుపుతూ సంబంధించిన ధ్రువపత్రాలను జత చేస్తూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జైపూర్ మండలం సర్వేయర్ రామస్వామి



జూనియర్ అసిస్టెంట్ స్వామి విజయ్ కుమార్ జైపూర్ పంచాయితీ కార్యదర్శి ఉదయ్ కుమార్. ప్రసన్న గౌడ్ ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నాము

జిల్లా అంతటా వరి కొనుగోలు చివరి దశకు చేరుకున్నది. మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు ప్రక్రియ నాలుగు రోజుల్లో పూర్తి చేయాలి

## – జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్‌ప్రతినిధి జూన్ 6, సూర్య మేజర్ న్యూస్:** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌరసరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అంతటా వరి కొనుగోలు చివరి దశకు చేరుకున్నదని, మిగిలిన ధాన్యాన్ని నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల వల్ల కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు ఎదురైనప్పటికీ, అధికారుల సమిష్టి కృషితో సజావుగా కొనుగోలు కొనసాగిందని చెప్పారు. తడిసిన ధాన్యాన్ని కూడా రైతుల నుంచి మద్దతు ధరకు సేకరిస్తున్నామని, ఒక్క గింజ మిగలకుండా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు 1,76,843 మె.టన్నుల వరి సేకరించామని, గత ఏడాదితో పోలిస్తే 6,090 మె.టన్నులు అధికమని చెప్పారు. 38,841 మంది రైతులు పడి విక్రయించగా, మొత్తం ప్రక్రియను డీసీఎస్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ నెంబర్ 9182958858 ను సంప్రదించాలని సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా, అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీసీఎస్ఓ కిరణ్ కుమార్, మేనేజర్ సుధాకర్,అధికారులు, తదితరులు



పాల్గొన్నారు.

# విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలి

## – నిర్మల్ డీఈవో రామారావు

**సోన్, జూన్ 6 సూర్య మేజర్ న్యూస్:** రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలని నిర్మల్ డీఈవో రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని సోన్ కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన కేజీబీవీ టీఎస్ఎంఎస్, యుఆర్ఎస్, గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న వంట సిబ్బందికి నూతన మెనూ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమ నిర్వహణను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన, పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వారి విద్యా ప్రగతికి తోడ్పాడాలని సూచించారు. అందుకు వంట సిబ్బంది సరైన జాగ్రత్తలు పాటిస్తూ, నాణ్యమైన సరుకులతో రుచికరంగా వండి, వడ్డించాలని తెలియజేశారు. నూతన మెనూ ప్రకారం వంటలు వండి విద్యార్థులకు అందించాలని తెలిపారు.




ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యార్థులకు అన్ని పోషకాలతో కూడిన నాణ్యమైన తాజా కూరగాయలు, సరుకులతో రుచికరంగా వండి విద్యార్థులకు అందించాలని, వారి ఆరోగ్యాన్ని కాపాడుతూ, వారు చదువులో ముందుండేలా దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ల సమన్వయకర్త సలోమికరుణ, విద్యాశాఖ సమన్వయకర్తలు నరసయ్య, ప్రవీణ్ కుమార్, లింబాద్రి, సోన్ కేజీబీవీ ప్రత్యేక అధికారిని లతా దేవి, డిఆర్పి సమత, శిక్షణ పొందిన వంట సిబ్బంది వసంత, శిరీష జిల్లాలోని కేజీబీవీ, యు ఆర్ ఎస్, మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ స్కూల్ పాఠశాలల వంట సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల భవనం కూలి ఇద్దరికి గాయాలు

**కుబీర్ జూన్ 6, సూర్య మేజర్ న్యూస్:** కుబీర్ మండలం అంతర్నీ గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాల



భవనం శుక్రవారం కూలిపోయింది. ఆ సమయంలో ఆడుకుంటున్న ఇద్దరు బాలురు గాయపడ్డారు. వారిలో ఓ బాలుడు సాయికుమార్ (7) తలకు, ప్రేమ్ కుమార్ (6) కాలుకు గాయాలయ్యాయి. స్థానికులు వారిని బయటకు తీసి భైంసా ఆసుపత్రికి తరలించారు. గ్రామస్తుల వివరాల ప్రకారం కొత్త భవనం ఉన్నా, పాత భవనంలోనే పిల్లలు ఆడుకుంటున్నారు.

# మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్చండి

**తలమడుగు జూన్ 6 సూర్య మేజర్ న్యూస్:** తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల నీ పిల్లల్ని చేర్చాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నరు. బడి బాట కార్యక్రమంలో భాగంగా తలమడుగు మండల కేంద్రంలో రైతు వేదికలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ కార్యక్రమంలో మాట్లాడుతూ బడి ఏడు పిల్లలను మన ప్రభుత్వ పాటశాలలో చేర్చాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాల అన్ని సౌకర్యాలు సౌలభ్యాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చదివించి మీ పిల్లలైనా విద్యార్థులను ప్రయోజకులను చేయించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బడి ఈడు పిల్లలందరినీ మన ప్రభుత్వ బడిలో చేర్పించాలని మన పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాల తో పాటు నిష్ణాతులు అయిన ఉపాధ్యాయులు ఉన్నారని,ప్రయోగశాల, కంప్యూటర్ ల్యాబ్ ఉందని,పుస్తకాలు,కాపీలు ఉచితంగా ఇస్తారని,ఉచితంగా మధ్యాహ్న భోజనం,రాగి జావా ఇస్తారని,పేద వారు అనవసరంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు కట్టి నష్టపోవద్దని మీరు మన పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడి సరియైన నిర్ణయం తీసుకోవాలని,అందరూ బడి బాటను విజయవంతం చేయాలని మండల విద్యాధికారి వెంకట్ రావ్ తెలిపారు. ఏపిఎం శేఖర్, పాఠశాల ప్రారంభం అయ్యేలోగా యూనిఫాం కుట్టడం పూర్తి అవుతుందని తెలిపారు.మంచి ఫలితాలు రావడం పట్ల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఛైర్మెన్ సునంద, ఎస్ హెచ్ జి సభ్యులు, గ్రామస్తులు,పాఠశాల ఉపాధ్యాయులు,ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు,పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాల అందజేత

**పెంబి, జూన్ 6,సూర్య మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద వాళ్ళ సొంత ఇంటి కళ నెరవేరుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ధ్రువ పత్రాలను అందజేసి, నిర్మాణ పనులకు భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అసలైన పేద వాళ్లకు న్యాయం జరుగుతుందని పేద వాళ్ల సొంతింటి కళ నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ప్రతి పక్ష పార్టీలు చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. కవ్వాల అటవీ ప్రాంతంలో ని కొన్ని గ్రామాలకు అడ్డంకులు ఉన్నాయని ప్రభుత్వం తరుపున అనుమతులు రాగానే ఇండ్లను మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి, ఎంపీడీఓ రమాకాంత్,నాయకులు తులాల శంకర్, గుగ్గిళ్ల భూమేష్, కృష్ణ మోహనచారి, తోకల మహేందర్, మల్లెపెల్లి స్వామి, బోరె రమేష్,ఖాన్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# పసుపు రైతులు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలి

## – మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్

సోన్, జూన్ 6 సూర్య మేజర్ న్యూస్: పసుపు వేసే రైతులు పసుపు విత్తన శుద్ధి తప్పనిసరి గా చేయాలని ఏవో వినోద్ కుమార్ తెలిపారు .లోకల్ వెల్మల్ గ్రామ శివారు లో గల. పసుపు పంట. వేస్తున్న. రైతుల పొలాలను సందర్శించడం జరిగినది. నైరుతి రుతు పవనాలు ముందుగా రావడం వళ్ళ వ్యవసాయా పనులు జోరుగా కొనసావుతున్నాయి . రైతుల వాతావరణ సమాచారాన్ని తెలుసుకుని దానికనుగుణంగా తగిన వర్షపాతం పడిన తరువాతనే విత్తనాలను విత్తుకోవాలి. పసుపు పంటలో విత్తనాలు శుద్ధి తప్పకుండ రిడోమిల్, దాని తరువాత ట్రైకోదెర్మా తో విత్తనా శుద్ధి చేసుకోవాలి .అలాగే రైతులు లైసెన్స్ కలిగి ఉన్న డీలర్స్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి . కొన్న వాటికీ తగిన రషీదు ను తీసుకుని భద్రపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రైతులు భీమేశ్వర్ పాల్గొన్నారు.

